శ్రీ అంబా పంచరత్నమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ శంకరాచార్య విరచిత

శ్రీ అంబా పంచరత్నమ్ - భావార్థముతో.

01. అంబా శంబర వైరితాత భగినీ శ్రీ చంద్ర బింబాననా।
బింబోష్ఠీ స్మితభాషిణీ శుభకరీ కాదంబ వాట్యాశ్రితా।
హ్రీంకారాక్షర మంత్ర మధ్య సుభగా శ్రోణీ నితంబాంకితా।
మా మంబాపురవాసినీ భగవతీ హేరంబ మాతావతు॥

మన్మథుని తండ్రియైన విష్ణుదేవుని సోదరియై చంద్రుని బోలిన ముఖము కలదై, బింబ పుష్పములవంటి అధరములు కలదై, ముఖమున చెరగని చిరునవ్వు కలదై, కదంబ వన సంచారిణియై, హ్రీంకారాక్షర మధ్యములో స్థితురాలై, సర్వాంగ భూషితయై, హేరంబుని మాతయై, అంబాపురమున వసించు దేవిని నన్ను కరుణించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

02. కళ్యాణీ కమనీయ సుందరవపుః కాత్యాయనీ కాళికా।
కాలా శ్యామల మేచకద్యుతిమతీ కాదిత్రీ పంచాక్షరీ।
కామాక్షీ కరుణానిధిః కలిమలారణ్యాతి దావానలా।
మా మంబాపురవాసినీ భగవతీ హేరంబ మాతావతు॥

సమస్త కళ్యాణములను ప్రసాదించునదై, అత్యంత సౌందర్యవతియై, నెమలి పింఛము పైగల నీలి రంగును బోలు కాళికా స్వరూపము కలదై, కాత్యాయనీ రూపిణిగా, పంచాక్షరీ స్వరూపిణియై, గాయత్రీ పరదేవతగా, కరుణా స్వరూపిణియైన కామాక్షిగా, కలి కల్మషమును తొలగించునదై హేరంబుని మాతయై అంబాపురమున వసించు దేవిని, నన్ను కరుణించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

03. కాంచీ కంకణ హార కుండలవతీ కోటీ కిరీటాన్వితా।
కందర్పధ్యుతి కోటి కోటి సదనా పీయూష కుంభస్థనా।
కౌసుంభారుణ కాంచనాంబరావృతా కైలాసవాసప్రియా।
మా మంబాపురవాసినీ భగవతీ హేరంబ మాతావతు॥

కంఠమున, హస్తములకు, కర్ణములకు వజ్రాభరణములను ధరించినదీ, కందర్పుని మించిన సౌందర్య కిరణములు కలది, తన బిడ్డలకు అమృతమును పంచు మాతృ స్థానములు కలది, ఎరుపు వర్ణపు బంగారు చీరను ధరించినది, ఈశ్వరునకు ప్రియమైనది, హేరంబుని మాతయై అంబాపురమున వసించు దేవిని, నన్ను కరుణించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

04. యా సా శుంభ నిశుంభ దైత్య శమనీ యా రక్తబీజాశనీ।
యా శ్రీ విష్ణు సరోజ నేత్ర భవనా యా బ్రహ్మ విద్యాసతీ।
యా దేవీ మధుకైటభాసురరిపుః యా మాహిష ధ్వంసినీ।
మా మంబాపురవాసినీ భగవతీ హేరంబ మాతావతు॥

శుంభ నిశుంభాసురులను వధించినదీ, రక్తబీజాసురుని సంహరించినదీ, విష్ణు భగవానుని నేత్రములలో యోగమాయగా వసించునదీ, బ్రహ్మ విద్యా స్వరూపిణీ, మధుకైటభ రాక్షసుల వైరియైనది, మహిషాసురుని సంహరించినది, హేరంబుని మాతయై అంబాపురమున వసించు దేవిని నన్ను కరుణించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

05. శ్రీ విద్యా పరదేవతాది జననీ దుర్గా జయా చండికా।
బాలా శ్రీ త్రిపురేశ్వరీ శివసతీ శ్రీ రాజరాజేశ్వరీ।
శ్రీ రాజ్ఞీ శివదూతికా శ్రుతినుతా శృంగార చూడామణీ।
మా మంబాపురవాసినీ భగవతీ హేరంబ మాతావతు॥

శ్రీ విద్యా స్వరూపిణియై, దుర్గ, జయ, చండిక, బాల, త్రిపురేశ్వరి, శివసతి, శ్రీ రాజరాజేశ్వరి, ఐశ్వర్య ప్రదాయిని, వేదములచే స్తుతింపబడునది, హేరంబుని మాతయై అంబాపురమున వసించు దేవిని, నన్ను కరుణించవలసినదిగ ప్రార్థిస్తున్నాను.

06. అంబా పంచకమద్భుతం
పఠతిచేత్ యోవా ప్రభాతేనిశం।
దివ్యైశ్వర్య శతాయురుత్తమమతీమ్
విద్యాం శ్రియాం శాశ్వతీం।
లబ్ధ్వా భూ మితలే స్వధర్మ నిరతాం
శ్రీ సుందరీం భామినీం।
అంతే స్వర్గఫలంలభేత్ విబుధైః
సంస్తూయ మానోనరహః॥

ఈ ఐదు పంచరత్నములను ప్రాతఃకాలంలో, సాయంసంధ్యలో ఎవరైతే శ్రద్ధతో పఠిస్తారో వారు జీవితంలో సర్వ కామ, అర్థములను పొంది, దీర్ఘాయుష్షుతో, జ్ఞానముతో మోక్షమును పొందుతారు.

// ఇతి జగద్గురు శ్రీ శంకరాచార్య విరచిత శ్రీ అంబా పంచరత్నమ్ సంపూర్ణమ్ //

– – – = – – –



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)